


ప్రభుత్వ సలహాదారుగా నారమల్లి పద్మజ



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా నారమల్లి పద్మజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా ఆమె వ్యవహరించనున్నారు. నారమల్లి పద్మజ వైసిపి ఏర్పడినప్పటి నుంచి కీలకంగా ఉన్నారు. అధికార పార్టీ ప్రతినిధిగా ఉన్నారు. టివి డిబేట్లలోనే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అనుకూలంగా పాల్గొంటారు. అలాగే తిరుపతి స్మార్ట్‌సిటీ ఛైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారుగా నారమల్లిని నియమించారు. త్వరలోనే శ్రీవారిని దర్శించుకోనున్నట్లు ఆమె 'ప్రజాశక్తి'కి తెలిపారు.

'అపాచీ..'హిట్టా..ఫట్టా..!'

ఇనగలూరులో 'రియల్' జోరు
ఎకరా రూ.కోటి పైమాటే..
ప్రభుత్వ భూములపై వైసిపి 'కన్ను'
'మన్నవరం' అనుభవంతో అనుమానాలు

అపాచీ పరిశ్రమకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భూమిపూజ చేసింది మొదలు ఆ ప్రాంతంలో భూములకు రెక్కలొచ్చాయి.. ఎకరా రూ.కోటి రూపాయలపైనే ధర పలుకుతోంది.. రియల్ వ్యాపారం మళ్లీ జోరందుకుంది. ప్రభుత్వ భూములపై అధికార పార్టీ 'కన్ను' పడింది. అయితే రియల్ వ్యాపారం జోరందుకున్నా 'మన్నవరం' అనుభవంతో రియల్టర్లు ముందడుగు వేయాలంటే ఒకింత ఆందోళన చెందుతున్నారు. అయినా 'అపాచీ' ఆశతో వెంచర్లు వేసి భూముల క్రయవిక్రయాల జోరు పెంచారు.



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద దాదాపు రూ.700 కోట్లతో అపాచీ ఆధ్వర్యంలో పాదరక్షల తయారీ పరిశ్రమ వస్తుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఉత్పత్తి ప్రారంభమైతే దాదాపు ఐదువేల మంది వరకు ఇక్కడ ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. దీనికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించారు. పోలి పంచాయతీ పరిధిలోనూ పరిశ్రమల స్థాపనకు ఎపిఐఐసి వారు ఇప్పటికే భూసేకరణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి..రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది..అపాచీ పాదరక్షల పరిశ్రమకు తోడు సమీపంలోనే వేంకటగిరి-రాపూరు జాతీయ రహదారి ఉండడంతో తమిళనాడు, తెలంగాణా ప్రాంతాలకు చెందిన రియల్టర్లు సైతం ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి వెంచర్లు వేయడం ప్రారంభించేశారు. మరోవైపు ఇదే మార్గంలో ఏర్పేడు సమీపంలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ వంటి ప్రఖ్యాతి గాంచిన జాతీయ విద్యా సంస్థలు ఉన్నాయి. ఒక్కో ఎకరం విలువ కోటి పైమాటే. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా ఇనగలూరులో రియల్ వ్యాపారం హిట్టవుతుందా..? లేక ఫట్టవుతుందా..? అన్న అనుమానాలు జనాల్లో రేకెత్తుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు.

మన్నవరంతో నిండా మునిగారు..!!

శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం, వెలంపాడు, వాంపల్లె, పోలి, ఇనగలూరు, జగ్గరాజుపల్లె, ఎంపేడు ప్రాంతాల్లో 2010కి పూర్వం భూముల ధరకు పెద్దగా డిమాండు ఉండేది కాదు. ఇక్కడ మొత్తం వ్యవసాయ భూములు కావడంతో రైతులు మాత్రమే కొనుగోలు చేసే వారు. అయితే 2010 సెప్టెంబరు 1న మన్నవరం వద్ద ఎన్ టీపీసీ, బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలో రూ.6వేల కోట్ల అంచనాతో విద్యుత్ ఉపకరణాల తయారీ పరిశ్రమకు అప్పటి భారత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ భూమి పూజ చేయడంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. అప్పట్లోనే మన్నవరం, వెలంపాడు, కలవగుంట, వాంపల్లె ప్రాంతాల్లో ఎకరా రూ.30 నుంచి రూ.40లక్షల వరకు పలికింది. తిరుపతి, నెల్లూరు, చెన్నై, హైదరాబాదు ప్రాంతాలకు చెందిన 'రియల్' వ్యాపారులు ఇక్కడ పోటీలు పడి మరీ పెద్ద మొత్తంలో భూములు కొనుగోలు చేశారు. సుమారు మూడేళ్ల పాటు ఈ రియల్ వ్యాపారం జరిగింది. ముఖ్యంగా ఏర్పేడు-వెంకటగిరి ప్రధాన రహదారి సమీపంలో చాలా మంది వెంచర్లు వేశారు. భవిష్యత్తు మీద ఆశతో రూ.లక్షలు వెచ్చించి ఇక్కడ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన్నవరం పరిశ్రమపై చిన్నచూపు చూడటం... అభివద్ధికి నిధులు కేటాయించక పోవడంతో ఉత్పత్తి ఆగిపోయింది. ఈ పరిశ్రమ ప్రభావం రియల్ వ్యాపారంపై పడింది. భూముల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. చాలా మంది రియల్ వ్యాపారులు బాగా నష్ట పోయారు. వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు సైతం ఎందుకు ఇక్కడ భూమి కొనుగోలు చేశామని వేదన వ్యక్తం చేస్తున్నారు.




ప్రభుత్వ భూములపై వైసీపీ నేతల 'కన్ను'

శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు సమీపంలో అపాచీ పరిశ్రమ రాకతో భూముల ధరకు రెక్కలు రావడంతో ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములపై కొంతమంది నేతల కన్ను పడింది. ఈ భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి వీరు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ నేతలు కొందరు ప్రభుత్వ భూముల కోసం రెవిన్యూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎంపేడు వద్ద ఇలానే జరిగింది. ఈ ఆక్రమణలపై పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు అడ్డుకట్ట వేశారు. భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని అపాచీ పరిసర ప్రాంతంలో ప్రభుత్వ భూమి పరాధీనం కాకుండా చూడాల్సి ఉంది.

ఎంఎల్‌సి ఓట్ల చేర్పింపులో...

అధికార పార్టీ అక్రమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పెద్దల' సభకు జరిగే ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మేధావుల ఎన్నికల ఔనత్యాన్ని దిగజార్చే విధంగా ఓట్ల చేర్పింపులోనే అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. తిరుపతి ఎంబి భవన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు, టీచర్ల ఎన్నికల్లో మేధావులు, టీచర్లు పోటీ చేసి పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా గెలుస్తున్న నేపథ్యంలో అలాంటి 'పెద్దల' సభలో ప్రజాస్వామ్యం గొంతు నొక్కేలా బిజెపి, టిడిపి, వైసిపిలు వ్యవహరిస్తున్నాయన్నారు. వాలంటరీ వ్యవస్థ నుంచి ఐఎఎస్‌ల వరకు అధికారులను ఉపయోగించుకుని నకిలీ ఓటర్లను చేర్పించిందని విమర్శించారు. దీన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులుగా తీవ్రంగా అడ్డుకుంటామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడిలో అటవీ కార్మికులు గత రెండేళ్లుగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం కార్మికుల పట్ల వివక్ష పాటిస్తూ కొందరిని రెగ్యులరైజ్ చేస్తూ, మరికొందరిని టిటిడి కార్పొరేషన్‌లో కలుపుతోందన్నారు. టిటిడి యాజమాన్యం జోక్యం చేసుకుని అందరికీ సమ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్లు పెడితే నాణ్యమైన విద్యుత్ వస్తుందని విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమల్లోకి తెస్తుందని, దీన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పాల్గొన్నారు.

టిటిడి కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా కార్తిక దీపోత్సవం

ప్రజాశక్తి తిరుపతి సిటీ టిటిడి పరిపాలన భవనం నందు టిటిడి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిటిడి కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిటిడి అధ్యక్షులు వై వి సుబ్బారెడ్డి, టిటిడి ఈవో ధర్మారెడ్డి, జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సదా భార్గవి సూచనల మేరకు టీటీడీ పరిపాలన భవనం నందు గురువారం కార్తీకదీపం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి కాంట్రాక్టర్ సభ్యులు శివశంకర్ రెడ్డి ,శ్రీనివాస్ కుమార్ రెడ్డి, శుభగిరి ,వేణుగోపాల్ నాయుడు ,మారుతి నాయుడు, జొన్న వెంకటేశ్వర్లు , ఆర్ఆర్ తులసి బిల్డర్స్ అధినేత పాల్గొన్నారు

నిరుద్యోగ 'తోపులాట'


102 సెక్యూరిటీ గార్డులకు 5వేల మంది
రూ.11వేల వేతనానికి టిటిడి నియామకం



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రూ.11వేల వేతనంతో పని చేసేందుకు 102మంది సెక్యూరిటీ గార్డుల నియామకానికి లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ ఏజెన్సీ ప్రకటన విడుదల చేసింది. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి యువత పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దాదాపు ఐదువేల మంది వచ్చి ఉంటారని అంచనా.. ఉద్యోగం కోసం నిరుద్యోగుల తోపులాట 'దారిద్ర్యానికి' అద్దం పట్టింది.

తిరుపతి తిరుమల దేవస్థానంలో పొరుగు సేవల విధానంలో సెక్యూరిటీ గార్డుల కొరకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలు, విద్యాసంస్థలు ఆసుపత్రుల వద్ద సెక్యూరిటీ గార్డుల నియామకం కోసం లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ ఏజెన్సీ ఈ ప్రక్రియ చేపట్టింది. నెలకు రూ. 11వేలు జీతానికి 102 మంది సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ ఏజెన్సీ నియామకం చేపట్టింది. ఈ ఉద్యోగాల కోసం రాష్ట్ర నలుమూలల నుంచి యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆవరణలో చేపట్టిన నియామక ప్రక్రియలో పాల్గొనేందుకు 5 వేల మందికిపైగా యువకులు తరలివచ్చారు. ఏజెన్సీ సైతం ఊహించని విధంగా యువకులు తరలి రావడంతో అదుపు చేయడం సాధ్యం కాక పోలీసుల సహకారం తీసుకోవాల్సి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా యువత తెల్లవారుజామున తిరుపతికి చేరుకుని ముందు వరుసలో నిలబడేందుకు పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో తోపులాట జరిగింది. రద్దీని చూసి కొందరు యువకులు నియామక ప్రక్రియలో పాల్గొనకుండానే వెనుతిరిగి వెళ్ళిపోయారు.



ఎస్వీసీఈ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ ఇంటర్ వర్సిటీ ఎంపికల్లో తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి క్రీడా పోటీలలో రాణించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు అకడమిక్స్ తో పాటు క్రీడా పరమైన అంశాలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందని, దీంతో సౌత్ జోన్ స్థాయిలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల్లో ఎస్విసిఈ నుండి 22 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. కళాశాల చైర్మన్ ఎ.గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడల్లో ఎస్విసిఈ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మంచి గుర్తింపును తీసుకొస్తున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు బి. కిషోర్ నాయక్, బి.పార్వతి పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన భుజంగరావు కుటుంబం గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని వారు చెక్కు రూపంలో ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులకు అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవారి దర్శనం కల్పించారు.

వసంతభాయ్‌కి 'ఉద్యోగం'

తిరుపతి సచివాలయంలో తొలి కారుణ్య నియామకం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర సచివాలయ వ్యవస్థలోనే మొట్ట మొదటి సారిగా కారుణ్య నియామకం కింద రామకుప్పం మహిళ వసంతభాయ్ ఉద్యోగ అవకాశం దక్కించుకున్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజక వర్గం, రామకుప్పం ప్రాంతానికి చెందిన మోహన్ నాయక్ తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర రెడ్డి సొంత నియోజక వర్గమైన తిరుపతి జీవకోన ప్రాంత సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య సమస్యలతో మోహన్ నాయక్ ఇటీవల మతి చెందారు. దీంతో మోహన్ నాయక్ భార్య వసంత భాయ్ కుంగిపోయారు. ఊరుకాని ఊరులో తన భర్త ను పోగొట్టుకున్న బాధతో కన్నీరు మున్నీరయ్యేలా విలపించారు. కుటుంబ పోషణ భారంగా మారింది. తన బాధ ను ఎవరికి చెప్పుకొవాలో దిక్కు తోచనిస్థితి ఆమెది. ఇలా ఇబ్బంది పడుతున్న తరుణంలో నే తాను నివాసం ఉంటున్న జీవకోన వద్ద గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిని కలిసి తన కష్టాన్ని చెప్పుకుని సాయం అర్థించారు. ఎంఎల్ఎ స్పందిస్తూ అనంతపురం రీజియన్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వసంతా భాయికి ఉద్యోగం వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో జీవకోన సచివాలయంలో అడ్మిన్ ఉద్యోగం వసంతాభాయికి దక్కింది.



'కరప్షన్ ఫ్రీ ఇండియా' కోసం కృషి: కెవి రమణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

లంచగొండితనం లేని భారతదేశం కోసం కృషి చేద్దామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం శాఖ బ్రాంచ్ మేనేజర్ కె.వి రమణ పిలుపునిచ్చారు. గురువారం మంగళం పరిధిలోని మంగళం పంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ అవేర్నెస్ క్యాంపెయిన్-2022 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశం భావితరాలకు కరప్షన్ ఫ్రీ ఇండియాను అందించడమే ప్రధాన ధ్యేయంగా తమ బ్యాంకు ద్వారా విద్యార్థులకు స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ క్యాంపెయిన్ లో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు లంచగొండితనం నిర్మూలన అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. నేడు లంచగొండితనం దేశాభివద్ధికి ఓ పెద్ద వెనుకబాటుగా మారిపోయిందన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోషియల్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్ ను 80 వేల రూపాయలతో నిర్మించి ప్రారంభించారు. మొక్కలను నాటారు. లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కట్టుబడి ఉన్నామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. వ్రాత పరీక్ష పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.కేశవులు నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ఈ పాఠశాలకు అవసరమైన వాటిని తమ బ్యాంకు ద్వారా సహకరిస్తున్న మంగళం శాఖ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ కె.వి.రమణకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ హెడ్ రాజ్ కమల్ నాయక్, పాఠశాల అసిస్టెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.





అధికారుల వేధింపులు అరికట్టండి

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - గూడూరు

'అధికారుల వేధింపులు అరికట్టాలి' అని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రదర్శనగా గాంధీ బొమ్మ మీదుగా బజారువీధి, ఆస్పత్రి రోడ్డు, పాత బస్టాండ్, టవర్‌క్లాక్ సెంటర్ మీదుగా గూడూరు ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఏడుగురు కార్మికులకు పది నెలలుగా జీతాల్లేవని, కుటుంబ నిర్వహణకు అప్పులు చేసి బతకాల్సి వస్తోందని వాపోయారు. విధి నిర్వహణలో మృతిచెందిన బత్రిపోలయ్య కుటుంబంలోని బత్రి నాగేంద్రకు ఉద్యోగం చూపించలేదన్నారు. డంపింగ్‌యార్డులో పనిచేస్తున్న కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, యూనిఫాం, కొబ్బరినూనె ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్, అక్టోబర్ నెల జీతాలు అందలేదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, అనారోగ్యం పాలవుతున్నా పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తుంటే తమ కనీస అవసరాలను సైతం కమిషనర్ తీర్చకపోవడం అన్యాయమని మండిపడ్డారు. వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. గూడూరు ఆర్డీవో స్పందిస్తూ శనివారం గూడూరులోని షాదీమందిర్‌లో సమస్యలపై చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల గౌరవాధ్యక్షులు పి.మణి, జోగి శివకుమార్, అడపాల ప్రసాద్, సుబ్బయ్య, బి.గోపి, పట్టణ కార్యదర్శి డి.కోటేశ్వరరావు, బి.మురళి, డి.పెంచల ప్రసాద్ పాల్గొన్నారు.

సినీరంగంలోకి వస్తానంటే సంతోషిస్తా..!

కూతురు, కొడుకు సినీ ఎంట్రీపై రోజా వ్యాఖ్యలు
వేడుకగా మంత్రి పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుమల

'నా కూతురు, కొడుకు సినీ ప్రవేశం చేస్తానంటే తల్లిగా మొదట సంతోషించేది నేనే..అయితే నా కుమార్తె బాగా చదువుతోంది.. శాస్త్రవేత్త కావాలనుకుంటోంది.. సినిమాల్లోకి వచ్చే ఆలోచన నా కూతురికి లేదు' అని మంత్రి ఆర్‌కె రోజా తన పిల్లల భవిష్యత్‌పై వ్యాఖ్యలు చేశారు. గురువారం తన పుట్టినరోజు పురస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్న ఆమె పై విధంగా స్పందించారు. సినీ రంగం నుంచి రాజకీయ రంగంలోకి రోజా అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. మొదట ఆమె టీడీపీ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. చంద్రగిరి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. సొంత వాళ్లే వెన్నుపోటు పొడవడంతో ఓటమిపాలయ్యానని అప్పట్లో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఆ తర్వాత ఆమె వైఎస్ జగన్ వెంట నడిచారు. నగరి నుంచి రెండు దఫాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండో దఫా కేబినెట్ విస్తరణలో రోజా మంత్రి పదవి దక్కించుకోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. చిత్తూరు జిల్లాలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చే అవకాశం లేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కాదని, రోజాకు చాన్స్ దక్కే అవకాశమే లేదన్నారు. అందరి అంచనాలను తలకిందలు చేస్తూ మంత్రి పదవి దక్కించుకున్న రోజా...తన అన్న జగన్ వద్ద పలుకుబడి ఏంటో నిరూపించుకున్నారు.

ఈ నేపథ్యంలోనే గురువారం ఆమె పుట్టిన రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువుదీరిన ప్రాంతంలో పుట్టడం, పెరగడం, చదువుకోవడం, రాజకీయాల్లో పాల్గొనడం, మంత్రిగా అడుగు పెట్టడం ఆనందం కలిగిస్తున్నాయన్నారు. సినిమాల్లోకి రావడం తప్పేమీ కాదన్నారు. తన కుమార్తె, కుమారుడు సినిమాల్లోకి వస్తానంటే తల్లిగా, నటిగా చాలా సంతోషిస్తానన్నారు. వారిని ప్రోత్సహిస్తానన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పేర్నాటి

నగరిలోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర పర్యాటక,సాంస్కతిక వ్యవహారాల, యువజన సర్వీసుల క్రీడా శాఖా మంత్రి ఆర్ కే రోజా జన్మదిన వేడుకల్లో రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. సిద్ధవరం సొసైటి చైర్మన్ పాదర్తి. రాధాకష్ణా రెడ్డి, కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం సభ్యులు దువ్వూరు సాయి కష్ణా రెడ్డి, మనోహర్ ఉన్నారు.

మదర్‌థెరిస్సా పాఠశాలలో జన్మదిన వేడుకలు

ఎన్జీవో కాలనీ చివరిలో మదర్‌థెరిసా పాఠశాలలో మంత్రి ఆర్‌కె రోజా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యార్థుల మధ్య ఆర్‌కె రోజా కేక్‌ను కట్ చేశారు. కౌన్సిలర్ బాలసుబ్రమణ్యం, ఏకాంబరం, గుణశేఖర్, నరసింహారావు, పవన్‌కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్లు, అన్నదానం చేశారు.



'నాక్ ఎ ప్లస్' గ్రేడ్‌కు సమిష్టిగా పేనిచేయాలి : జేఈవో

క్యాంపస్: ఎస్ జి ఎస్ కాలేజీకి న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడానికి సమిష్టిగా పనిచేయాలని జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. కళాశాలలో జరుగుతున్న అభివద్ధి పనులను గురువారం ఆమె పరిశీలించారు. కళాశాలలోని తరగతి గదులు, అన్ని విభాగాల ల్యాబులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ ఎస్వీ డబ్ల్యు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు ఇటీవలే న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ లభించిందని చెప్పారు. ఎస్జీఎస్ కళాశాల తొలిసారి న్యాక్ గుర్తింపు కోసం వెళ్తున్న నేపథ్యంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బందంతోపాటు టీటీడీ లోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి కళాశాలకు న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించేలా ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకు శ్రీ గోవిందరాజస్వామి వాకర్స్ అసోసియేషన్ ప్రకటించిన నగదు బహుమతులను సదా భార్గవి అందజేశారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. డిఇవో డాక్టర్ భాస్కర్ రెడ్డి , ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో గోవిందరాజన్ , డిఎఫ్వో శ్రీనివాస్, ఈఈ మనోహరం , ఐటి జనరల్ మేనేజర్ సందీప్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీగోవిందరాజ స్వామి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

'చెకుముకి' సైన్స్ గోడపత్రికలు విడుదల

గూడూరు రూరల్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సెంటర్ వద్ద 'చెకుముకి సైన్స్ పరీక్షల పోస్టర్'ను అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. మండలస్థాయి పరీక్షలు నవంబర్ 18న శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచునారాయణ, పురుషోత్తమరావు, రామమోహన్, కటకం శ్రీను, గుర్రం విజయబాబు, ఇబ్రహీం, శంకర్ పాల్గొన్నారు.

నేడు 'చెకుముకి' మండల పోటీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 'చెకుముకి టాలెంట్ టెస్ట్' మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎస్‌వి షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా విజేతలైన వారికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, పట్టణ ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

గూడూరు రూరల్: గూడూరు రోటరీ క్లబ్ గూడూర్ వెస్ట్ ఆధ్వర్యంలో నరసయ్యగుంట గిరిజన కాలనీలోని 50 మంది గిరిజనులకు అధ్యక్షులు ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాఘవరెడ్డి, కృష్ణ, నరసప్ప, ఎస్ఎస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి స్పాన్సర్లుగా వ్యవహరించారు. కార్తీకమాసంలో వస్త్రదానం చేస్తే చాలా మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రామ్మోహన్, వాసుగౌడ్, తాళ్లూరి శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షులుగా శేషాచలం

పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడిగా శేషాచలం నియమితులయ్యారు. చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య ఆధ్వర్యంలో శేషాచలంను గురువారం ఘనంగా సత్కరించారు. శేషాచలం మాట్లాడుతూ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవికుమార్, పరంధామ, బాలాజీ, గజపతి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

దొరవారిసత్రం : పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, నాణ్యతను బుధవారం ఏకొల్లు జడ్‌పి హైస్కూలులో గురువారం నెలబల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపిడిఒ సింగయ్య ఆధ్వర్యంలో ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే కోడిగుడ్లలో వంట చేసే ఏజెన్సీల వద్ద పది శాతం తగ్గుతున్నట్లు గుర్తించారు. కొంతమంది పిల్లలకు గుడ్లు అందడం లేదని తేలింది. అన్నం, కూర పిల్లలకు కొరత పడుతున్నట్లు గుర్తించారు. కుకింగ్ ఏజెన్సీలకు తెలియజేసి నాణ్యత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మస్తానయ్య, ప్రధానోపాధ్యాయులు ముత్తుస్వామి పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ ఎరువులు పంపిణీ

దొరవారిసత్రం : ఏకొల్లు రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు సబ్సిడీ ఎరువులను ఎడిఎ నాగరాజు ఆధ్వర్యంలో విఎఎ నరేష్ సమక్షంలో అందజేశారు. యూరియా 266.50 రూపాయలు, డిఎపి 1349.99 రూపాయలుగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కుమ్మర్ల భూముల జోలికి రావద్దు : పెళ్లూరు సుమన్

కోట : కుమ్మర భూముల జోలికి రావద్దని కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు సుమన్ అన్నారు. టిడిపి హయాంలో మచిలీపట్నంలోనూ, నిన్నగాక మొన్న ప్రకాశం జిల్లా కలికివాయ బిట్రగుంటలోనూ, నేడు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం చిరువెళ్ల గ్రామంలోనూ అధికార పార్టీకి చెందిన వారు అభివృద్ధి పేరుతో లాక్కోవడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కుమ్మర్లకు చెందిన ఎనిమిది సెంట్ల భూమిని లాక్కోవాలని చూస్తున్నారని వాపోయారు. ఈనెల 19న శనివారం ఆత్మకూరు మండలం చిరువెళ్ల గ్రామంలో బాధితులకు అండగా నిలబడతామని తెలిపారు.

భద్రతా చట్టాలపై అవగాహన ఉండాలి

గూడూరు : రోడ్డు భద్రత చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గూడూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం మూడో రెండో పట్టణ పరిధిలోని జీవిఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు నియమాలను పాటించి వాహనాలను నడపాలన్నారు. లైసెన్స్ ఉంటేనే ద్విచక్రవాహనం నడపాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పవన్‌కుమార్, ఎంవిఐ సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

కరాటే విజేతకు అభినందనలు

సత్యవేడు : తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నవంబర్ 14వ తేదీన జరిగిన కరాటే పోటీలలో పాల్గొని ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థి హరిని సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు అభినందించారు. డిగ్రీ కళాశాలలో బీకాం తతీయ సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థి హరి తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన అంతర్ కళాశాల కరాటే పోటీల్లో సోమవారం పాల్గొన్నారు. అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ బాబు, కళాశాల కరాటే వ్యాయామ ఇంచార్జ్ ఢిల్లీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎపి పిజి సెట్ 'పేరు గొప్ప ఊరు దిబ్బ': ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్



రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కి సంబంధించి నిర్వహిస్తున్న పిజి సెట్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా కొనసాగుతున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్. మాధవ్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పిజి సెట్ కౌన్సెలింగ్ సమయంలో ఆప్షన్స్ పెట్టుకున్న విద్యార్థులకి ఫలితాలు మూడు సార్లు వాయిదా లు వేసిన అధికారులు ఆప్షన్స్ బుధవారం రాత్రి ఫలితాలు విడుదల చేసారని, అయితే విద్యార్థులకి అలాట్మెంట్ డౌన్లోడ్ చేసుకోవడానికి గురువారం మధ్యాహ్నం 1 గంట నుంచి ఇప్పటి వరకు సర్వర్ పని చేయడం లేదని, దీంతో విద్యార్థుల్లో అభద్రతా భావం నెలకొన్నదని పేర్కొన్నారు. ఎపి ఆన్లైన్ సంస్థకి అడ్మిషన్లు విషయం అప్పగించారని ఆ సంస్థ విద్యార్థుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. పిజి సెట్ కన్వీనర్ నజీర్ అహ్మద్ నుంచి కనీస స్పందన కూడా లేదని ఇటువంటి వ్యక్తులను పిజి సెట్ కన్వీనర్ గా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి గా నియమించి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు.

వికృతమాల ఆలయంలో వేలూరు పీఠాధిపతి



రేణిగుంట : వికృతమాల శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంను వేలూరు పీఠాధిపతి శ్రీ నారాయణి అమ్మ వారు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సోదరులు పసుపులేటి శివప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వర ప్రసాద్ కుటుంబ సమేతంగా నారాయణిఅమ్మకు స్వాగతం పలికారు. వికృతమాల చుట్టుపక్కల గ్రామ ప్రజలు నారాయణిఅమ్మను దర్శించుకున్నారు.

'సాయి' ఏజెన్సీ 'రూటే' వేరు

సిలిండర్‌పై రూ.100 అదనంగా వసూల్

ప్రజాశక్తి - గూడూరు రూరల్



కేంద్ర ప్రభుత్వం అడ్డూ అదుపు లేకుండా గ్యాస్ సిలిండర్ ధరను పెంచుకుంటూ రూ.1090 చేసింది. గ్రామాల్లో గ్యాస్ వెలిగించాలంటేనే భయపడి పొయ్యిల కట్టెల మీదనే వంటలు చేసుకుంటూ, అత్యవసరాల్లో గ్యాస్ వినియోగిస్తున్నారు. పరిస్థితి ఇంత కష్టంగా ఉంటే గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులను మరింత గుల్ల చేస్తున్నాయి. గ్యాస్ అసలు ధరపై రూ.100 అదనంగా వసూలు చేస్తూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఏజెన్సీపై ఫిర్యాదులు చేసినేసే అలిసిపోయామని వారు వాపోతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే దిక్కులేదని, ఆ ఒక్కరోజు అధికారులు హడావిడి చేసి తోసిరాజని దండుకుంటున్నారు తప్ప, వినియోగదారుల బాధలు పట్టించుకోవడం లేదన్నది వారి ఆవేదన. 30 కిలోమీటర్లు పైగా వెళ్లి గ్యాస్ సిలిండర్లను డోర్ డెలివరీ చేస్తున్న ఇతర ఏజెన్సీల డెలివరీ బాయిలు రూ.50కి మించి తీసుకోవడం లేదు. అయితే సాయి గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్ లు పట్టణ పరిధిలో 100 రూపాయలు అధికంగా వినియోగదారుల నుంచి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ ఏజెన్సీకి గతంలో అధికంగా కనెక్షన్లు ఉండగా ఇటీవల ఫిర్యాదులు వెల్లడంతో మరో గ్యాస్ ఏజెన్సీని గూడూరులో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాయి గ్యాస్ ఏజెన్సీల్లో రెండు వేల వరకు కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. ఎన్టీఆర్ గ్యాస్ ఏజెన్సీ, భరత్ గ్యాస్ ఏజెన్సీలు సాయి గ్యాస్ ఏజెన్సీ తో పోలిస్తే నిర్ణయించిన ధర కంటే కొద్ది మొత్తం తీసుకుని గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నారు. ఈ సాయి ఏజెన్సీ డెలివరీ బాయిలు మాత్రం ముక్కు పిండి 100 రూపాయలు అదనంగా వసూలు చేసి జేబులు నింపుకుంటున్నా ఆ ఏజెన్సీ నిర్వాహకులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొత్తగా వచ్చిన ఆర్డీఓ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని సాయి గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

డిబిఆర్లో సూపర్‌స్పెషాలిటీ లివర్ క్లినిక్



తిరుపతి సిటీ : గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ, చెన్నై వారి ఆధ్వర్యంలో డి.బి.ఆర్. ఎస్.కె. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో అడ్వాన్స్డ్ లివర్ క్లినిక్ ప్రారంభించారు. స్థానిక డిబిఆర్ హాస్పిటల్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి ఎండి గోపికష్ణారెడ్డి, మధు కష్ణారెడ్డి, ప్రముఖ లివర్ సర్జన్ డాక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలోనే లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ లివర్, ప్యాంక్రియాస్ సంబంధించిన వ్యాధులకు అత్యంత ఆదరణ పేరెన్నిక గలిగిన గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ, చెన్నై ఇప్పుడు వారి వైద్య సేవలను తిరుపతి జిల్లా వాసులకు అందించాలని సదుద్దేశ్యంతో అధునాతనమైన సూపర్ స్పెషాలిటీ లివర్ క్లినిక్ ను డాక్టర్ గోపికష్ణ రెడ్డి సౌజన్యంతో ప్రారంభించామన్నారు. ఇతర దేశాల్లో కోటి యాభై లక్షలు వ్యయం అయ్యే కాలేయ మార్పిడిని కేవలం 20 లక్షలు గ్లోబల్ ఆసుపత్రి అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. పెద్దవాళ్లకే కాక పిల్లలకు సైతం ఎంతో క్లిష్టమైన కాలేయ మార్పిడిని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. శ్రీకాళహస్తి చెందిన మూడు సంవత్సరాల మునీశ్వర్ పుత్తూరు కు చెందిన నిహాన్ రెండు సంవత్సరాలకు కాలేయ మార్పిడి చికిత్స విజయవంతంగా నిర్వహించామని వారు ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారన్నారు. ఇకనుంచి నెలలో ప్రతి మూడో గురువారం ప్రముఖ లివర్ సర్జన్ డాక్టర్ రజనీకాంత్ డివిఆర్ ఆసుపత్రిలో లివర్ సమస్యలకు చికిత్స అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణేష్ గ్లోబల్ హాస్పిటల్ హెచ్వోడి వి. భాస్కర్ రెడ్డి, వాసు రెడ్డి, మేనేజర్ శరవణ గణేష్, డివిఆర్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ కాలేజీలో మాస్ కాపీయింగ్

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో గత రెండు రోజులుగా ఎంసిఏ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షల్లో విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రైవేట్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మూడు రోజులుగా పరీక్షలు జరుగుతున్నా ఉన్నతాధికారులు పర్యవేక్షించకపోవడం శోచనీయం. దీంతో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న గదులలో తక్కువ మంది పర్యవేక్షకులు వేయడం ద్వారా విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడుతున్నారు. దీనిపై విద్యార్థి సంఘాలు, విద్యార్థులు శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అధికారులకు పని ఒత్తిడి వలన పర్యవేక్షణ కొరవడిందని విద్యార్థి సంఘాల ఆరోపిస్తున్నాయి. ఉన్నతాధికారుల స్పందించితగిన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యాసేవలో యూనియన్ బ్యాంక్

నాగలాపురం : గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివద్ధికి యూనియన్ బ్యాంక్ ఎపుడూ సహకరిస్తుందని నాగలాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరువైరాజ్ తెలిపారు. గురువారం ఎస్.ఎస్.పురం ఉన్నత పాఠశాలలో ఇంచార్జి హెచ్.ఎం ఉదయచంద్రిక అధ్యక్షతన విద్యార్థులతో ప్రత్యేక సమావేశమై 'వ్యవసాయం-ప్రాముఖ్యత' పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రాబోయే 10పరీక్షలో ప్రథమ మార్కులు పొందిన విద్యార్థి పైచదువులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వేణు , ఉపాధ్యాయులు బాబు, భూపాల్, కమ్మర శ్రీదేవి, రంజిత్ కుమార్, కంచి శ్రీదేవి పాల్గొన్నారు.

త్వరలోనే 'వయసు పెంపుదల' జీవో: మంత్రి బొత్స

ప్రజాశక్తి - క్యాంపస్

విశ్వవిద్యాలయాలలో పనిచేసే బోధనేతర సిబ్బందికి సంబంధించి 62 సంవత్సరాలకు వయసు పెంపుదల జీవోను వారం రోజుల్లో ప్రకటిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల సలహాదారుడిగా నియమితులైన సందర్భంగా వారికి సెక్రటేరియట్‌లో ఛాంబర్ ప్రారంభోత్సవానికి రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాల నాయకులను ఆహ్వానించారు. ఈ సమావేశానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు సజ్జల రామకష్ణరెడ్డి హాజరయ్యారు. మంత్రి బొత్స సత్యనారాయణ చాంబర్ లో అసోసియేషన్ నాయకులు, ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ రవికుమార్ కలిసి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి నాన్ టీచింగ్ సిబ్బంది జనవరి 2022వ సంవత్సరం నుంచి పదవి విరమణ పొందిన తర్వాత 62 సంవత్సరాల వయసు పెంపు జీవో కోసం ఎదురుచూస్తూ ఉన్నామని వివరించారు. వారికి జీతముగాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని లేని కారణం చేత చాలా ఇబ్బంది పడుతున్నారని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి పీకే. సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ బి. వెంకటేశ్వర్లు, సెక్రటరీగా ఎన్. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



స్ఫూర్తిదాయకంగా గ్రంథాలయ వారోత్సవాలు



తిరుపతి టౌన్ : పుస్తకాన్ని మించిన ఉత్తమ స్నేహితుడు ప్రపంచంలో ఎక్కడా వుండరని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ, సాహిత్య భారతి, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త నిర్వహణలో గురువారం సాయంత్రం తిరుపతి ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో పలు సాహిత్య కార్యక్రమాలు ఘనంగా సాగాయి. కవిసమ్మేళనం, పుస్తకావిష్కరణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పల్లిపట్టు నాగరాజు ఆత్మీయ సత్కారం కొనసాగాయి. సభకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, విశిష్ట అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ నైనార్ మధుబాల హాజరై మాట్లాడారు. ఏ.పి. గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు సభకు అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త వి.ఆర్. రాసాని,ప్రముఖ కవి, ఉప రాష్ట్రపతి అవార్డు గ్రహీత పసపల హరికష్ణా రెడ్డి విచ్చేశారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివప్రసాద్ సభను చక్కగా నిర్వహించారు.

విద్యతోనే బాలల హక్కుల పరిరక్షణ

రేణిగుంట : బెంగళూరు ప్రగతి సంస్థ, తిరుపతి వారి ఆధ్వర్యంలో సార్వత్రిక భాలల హక్కుల వారోత్సవాలను నవంబరు 14 వ తేది నుండి 20 వ తేది వరకు ఏర్పేడు, రేణిగుంట శ్రీకాళహస్తి మండలాల పరిధిలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు డైరెక్టర్ కెవి రమణ, కోఆర్డినేటర్ జయలక్ష్మి తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



పుత్తూరు టౌన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి మీనాకుమారి తెలిపారు. ఎంపియుపి స్కూలు, ఎస్ఆర్ చెరువు ఎంపిపి స్కూల్, జడ్‌పి గర్ల్స్ హైస్కూలులో పోటీలు జరిగాయి.

మంచి పాఠకుడే మంచి వక్త

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి మంచి పాఠకుడే మంచి వక్త, కవి, రచయిత కాగలడని ప్రముఖ రచయిత, కవి, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం అన్నారు. గురువారం స్థానిక శ్రీకాళహస్తి ప్రధాన గ్రంథాలయ శాఖలో కవి సమ్మేళనం జరిగింది. పలువురు కవులు, రచయితలు హాజరై గ్రంథాలయ ఆవశ్యకతను వివరిస్తూ కవితా పఠనం చేశారు. అనంతరం కవులు కయ్యూరు బాలసుబ్రమణ్యం, రవీంద్ర, ముని సుబ్బారెడ్డి, గురునాథం విశ్రాంత గ్రంథాలయాధికారి వెంకట క్రిష్ణయ్య, నాగరాజులను ఘనంగా సత్కరించారు. గ్రంథాలయాధికారులు లావణ్య, హరికష్ణ పాల్గొన్నారు.

రేణిగుంట : అమరదీపం సోషియల్ సర్వీస్ సొసైటీ, తిరుపతి ఆధ్వర్యంలో తారకరామానగర్ జడ్‌పి హైస్కూల్లో క్రీడా సంబరాలను ఎంపిటిసి మల్లెల కన్నయ్య ప్రారంభించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

సమాచార బోర్డులు తప్పనిసరి : ఆర్‌టిఐ కమిషనర్

తిరుపతి టౌన్ : సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కలిగి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమాచార నిమిత్తం అర్జీలు పెరుగుతున్నాయని రాష్ట్ర సమాచార కమిషనర్ ఉల్సాల హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. ప్రతి కార్యాలయం ముందు సమాచార బోర్డులు తప్పనిసరిగా పెట్టాలని, అధికారులు జవావుదారీతనంతో వ్యవహరించాలన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో ఆర్‌టిఐ దరఖాస్తులకు సంబంధించి కమిషనర్ కార్యాలయానికి అందిన వినతులపై క్యాంపు కోర్టు నిర్వహించి రెండు రోజులో పరిష్కరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్‌కు జేసీ డికె బాలాజీ, డిఆర్‌ఓ శ్రీనివాసరావు స్వాగతం పలికారు.

నేడు షార్ నుండి 'ప్రారంభ' ప్రయోగం



ప్రజాశక్తి-సూళ్లూరుపేట భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రైవేటు రాకెట్ ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది. గురువారం సరిగ్గా ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోట లోని సౌండింగ్ రాకెట్ ప్రయోగ వేదిక పై నుండి మొట్ట మొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్‌ను ఇస్రో ప్రయోగించనుంది. హైదరాబాద్ కు చెందిన స్కై రూట్ ఏరో స్పేస్ సంస్థ వారు ఈ రాకెట్ ను రూపొందించారు. భారత్ నుండి ప్రయోగించే మొదటి ప్రైవేటు రాకెట్ ఇదే కావడంతో దీనికి 'ప్రారంభ' అని నామకరణం చేశారు. ఈ ప్రయోగ సన్నాహాలను ఇస్రో చైర్మన్ సోమనాథ్ పర్యవేక్షిస్తున్నారు.



జిల్లా వైద్యాధికారికి ఐద్వా వినతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రుయాలో నవజాత శిశువులు గత ఏడు నెలల్లో దాదాపు 438 మంది మృతిచెందారని, వీటికి గల కారణాలు తెలుసుకుని పరిష్కరించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జయంతి, డాక్టర్ పి.సాయిలక్ష్మిలు జిల్లా వైద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. రుయాసుపత్రికి రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి సైతం చిన్న పిల్లల విభాగానికి చికిత్స కోసం తీసుకొస్తారని తెలిపారు. పసిపిల్లల మరణాలు లేకుండా చూడాలని, సరిపడా స్కానింగ్ అల్ట్రా సౌండ్ వెంటిలేటర్స్ ఏర్పాటు చేయాలని, నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ఆస్పత్రుల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు లావణ్య, అమ్ములు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి ఆకాంక్షించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జగనన్న క్రీడ సంబరాల్లో భాగంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ ఆటల్లో నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలకు సంబంధించి పురుషులు, మహిళల విభాగంలో మొత్తం 52 మందిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈనెల 21 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా క్రీడాధికారి ఉమా శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ ఆర్కాడ్ శంకర్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, పీఈటీలు పాల్గొన్నారు.

బస్సును సకాలంలో నడపండి

బిఎన్ కండ్రిగ : మండలంలోని పుత్తేరి గ్రామానికి వచ్చేటువంటి ఆర్టీసీ బస్సు సరైన సమయానికి రావటం లేదని యువకులు శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ సిఐ సీతమ్మకు వినతి పత్రం అందజేశారు. పుత్తూరు గ్రామం నుండి శ్రీకాళహస్తికి వెళ్లే విద్యార్థులు ఆర్టీసీ బస్సు కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కోసారి బస్సు రాకపోతే క్లాసులు మిస్ అయిన రోజులై ఎక్కువే ఉంటున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. సిఐ సీతమ్మ సానుకూలంగా స్పందించి సకాలంలో బస్సును పంపిస్తామని తెలిపారు. జయకృష్ణ, ప్రవీణ్, పూర్ణగణేష్, చందు పాల్గొన్నారు.

కాళంగి చెక్ డ్యామ్‌కు 9.96 కోట్లు మంజూరు

తడ : మండలం లోని కాళంగి నది చెక్ డ్యామ్ కు 9 కోట్ల 96 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. కొన్ని వేల ఎకరాలకు వ్యవసాయం, అనేక గ్రామాలకు తాగునీటికి ఇబ్బంది కలిగిస్తున్న ఉప్పునీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు కాళంగి నదిపై చెక్ డాం నిర్మించేందుకు ఇరిగేషన్ శాఖ 9 కోట్ల 96 లక్షల రూపాయల నిధులను విడుదల చేసేందుకు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఎయిడ్స్ పై అవగాహన ఉండాలి

గూడూరు : ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, దానిపై అవగాహన ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మేనేజర్ జయచంద్ర పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని చవటపాలెం లో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి, పాటలతో, ఆటలతో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దైవ కప, ఏఎన్ఎం, సార్డ్స్ సంస్థ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెనరా రోబెకో మిడ్ క్యాప్ ప్రారంభం

తిరుపతి సిటీ : భారతదేశంలోని ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలలో ఒకటైన కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, ఈక్విటీ, ఈక్విటీ-సంబంధిత సాధనాలలో ప్రధానంగా పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ అయిన కెనరా రోబెకో మిడ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ఆ సంస్థ ఏం డి, సి ఈ ఓ రజనీష్ నరులా తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కెనరా రోబెకో మిడ్ క్యాప్ ఫండ్ కొత్త ఆఫర్లు 11 న ప్రారంభించామని నవంబర్ 25 వరకు ఈ ఆఫర్ ఉంటుందని అన్నారు.

కుక్క కాటుకు విద్యార్థి మృతి

ప్రజాశక్తి -కె వి బి పురం

కే వి బి పురం మండలంలోని వగత్తూరు ఎస్టీ కాలనీకి చెందిన చెంచయ్య రత్న కుమారుడు చందు మతి చెందడంతో ఒక్కసారిగా గ్రామం మూగపోయింది. వివరాలకు వెళితే ..చందు పుట్టింది వగత్తూరైనా చదువుకునేది రేణిగుంటలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్నాడు. కొన్ని రోజుల ముందు కుక్క కరవడంతో సరైన వైద్యం అందించకపోవడం వలన గురువారం మతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్ వగత్తూరు ఎస్టీ కాలనీకి చేరుకొని చందు మతదేహానికి నివాళులు అర్పించారు. సిపిఎం సత్య వేడు డివిజన్ ఇంచార్జ్ దాసరి జనార్ధన్, సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE FAMILY JUDGE :: NELLORE

F.C.O.P. No. 156 / 2021

Gudi Anitha - Petitioner

Vs

Patta Mohan Kumar - Respondent

Notice

To,

Patta Mohan Kumar,

S/o Late **Patta Veera Swamy,** Residing at D.No.22-4-118, Tirumalagunta, Tirupathi, Tirupathi District.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే21-11-2022ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఈదూరు భాస్కరయ్య, ఎం.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the IV Additional District Judge: Tirupati

G.O.P.No. 270 / 2022

1) D.Samhitha Surya
2) D.Saamvika Soorya minors,
rep by Their mother D.Radhika /
3rd Petitioner/Natural Guardian ..Petitoners

V/s

NIL ...Respondants

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైన కనబరచిన 1 మరియు 2 మనువుదారు మైనర్లు అయినందున వారి తల్లి అయిన 3వ మనువుదారు శ్రీమతి డి.రాధిక పై మనువును దాఖలుచేసి క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలు ఆస్తిలో మైనర్ల వాటాకు రాబడు 2/3 భాగం ఆస్తిని విక్రయించుటకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిన దిగా కోరుచున్నారు. పై మనువు యందు ఎవ్వరికైన ఆక్షేపణలువున్న ఎడల అట్టివారు తమ ఆక్షేపణలను స్వయంగాని, వకీలు ద్వారా గాని 23.12.2022 తేదీన ఉదయం 10.30 గం॥లకు తిరుపతి 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో తెలుపుకొనవలసినది. అట్లు తప్పిన ఎడల పై కేసును పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా 23.12.2022

షెడ్యూలు: Chittoor District - Sri Balaji Registration District - Tirupati - Tirupati Rural sub - District - Tirupati Rural Mandal - No.16, Padi Village Accounts, Survey No.435/1B an extent of Ac 0.02 cents, Survey No. 433/1B an extent of Ac 0-27 cents, Survey No.433/2 an extent of Ac 0.28 cents, Survey No.454/2C an extent of Ac.0.50 cents in Total Ac 1-09 cents of land which was converted as per orders in J/1795/2015 by the R.D.O., Tirupati in Total Ac. 2-25 cents in which DHARANI LAYOUT Plot No.2 situated in Survey No.454/2C bounded on: **East:** 30 feet width Road, **West:** site of the vendor, **North:** Site in plot No.3, **South:** Site in plot No.1 with in these bounderies East to West 54 feet or 16.470 mts North to South 30 feet or 9.150 mts, Total 1620 sq.ft or 180 sq.yd. Vacant Site.

ఆనాల ప్రకాశం రెడ్డి
వి.విజయగోపాల్
న్యాయవాదులు, తిరుపతి. సెల్: 9440120839

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి మరియు కె.వి.బి.పురం పోలీసు వారికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్లు 1) అగ్గిపోతు శ్రీనివాసులు, S/o లేట్ వెంకటయ్య, 2) అగ్గిపోతు సుబ్రమణ్యం, S/o లేట్ బత్తెయ్య, గంగయ్యగుంట గ్రామం, కె.వి.బి.పురం మండలం, తిరుపతి జిల్లా అనువార్లు గౌరవనీ య శ్రీకాళహస్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెంబర్ 295/2016 వేసి 1) గోపాల్ బత్తెమ్మ, W/o గోపాల్ మరియు 2) ఓసూరు పద్మమ్మ అనువార్లపై ఇంజక్షన్ ఉత్తర్లు పొందియుండి, సదరు కేసు తిరిగి పునర్విచారణ నిమిత్తం I.A.NO.817/22 మరియు I.A.NO.822/2022 వాయిదా తేది 16-12-2022కి ఉంది. ఇలా ఉండగ పై తెలిపిన ప్రతివాదులు పద్మమ్మ మరియు బత్తమ్మలకు పోలీసు వారు సివిల్ కేసులో కొమ్ముకాస్తూ నా క్లయింట్సుకి దావా ఆస్తులపై ఆటంకాలు సృష్టించుచున్నారని చెప్పినందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరచడం ఏమనగా సదరు దావా ఆస్తులపై నా క్లయింట్స్‌కి తప్ప ఎవరికి ఎలాంటి హక్కు, అనుభవం లేదు. కె.వి.బి.పురం పోలీసు వారు నా క్లయింట్స్‌ని ప్రతినిత్యం స్టేషన్‌కి పిలిపించి దావా ఆస్థిలోకి పోవద్దు అని చెప్పే అధికారం లేదు. ఈ బహిరంగ ప్రకటన తర్వాత కూడా నా క్లయింట్సు హక్కు, అనుభవానికి ప్రతివాదులు కాని, కె.వి.బి.పురం పోలీసు వారు కాని ఆటంకాలు సృష్టించిన యెడల నా క్లయింట్సు మిమ్మల్ని కూడా ప్రతివాదులుగా చేర్చి సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటారని హెచ్చరిస్తున్నాము.

దావా షెడ్యూల్ ఆస్థిపరం

చిత్తూరు జిల్లా, కె.వి.బి.పురం మండలం, పెరిందేశం సర్వే రంగయ్యగుంట గ్రామపొలాలు.
1.S.No.175/P19 ఎ.1-50- పట్టానెంబర్ 299.
2.S.No.175/P21 ఎ.1-50-పట్టా నెంబర్ 301.
3.S.No.175/P20 ఎ.1-50-పట్టా నెంబర్ 300.
మొత్తం వెరసి ఎ.4.50.

A.SUDHAKAR, B.A.,B.L.,
Advocate,
Gopalavanam, SRIKALAHASTI.
Cell: 9440425335.